




# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కర్నూలు నంద్యాల

బుధవారం | 07 మే 2025

పేజీలు 8




ప్రసంగిస్తున్న మంత్రి టీజీ భరత్



మాట్లాడుతున్న మంత్రి సవిత



మాట్లాడుతున్న మంత్రి ఫరూక్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి



మాట్లాడుతున్న కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా



టెక్స్‌టైల్ పార్కుకు భూమి పూజ చేసి పనులను ప్రారంభిస్తున్న మంత్రులు,ఎమ్మెల్యేలు

## బీవీ కృషితోనే టెక్స్‌టైల్స్ పార్కు

# కల సాకారమైంది

- రాష్ట్ర మంత్రులు టీజీ భరత్, సవితా, ఫారూక్‌లు
- బనవాసిలో ఘనంగా మెగా టెక్స్‌టైల్ పార్క్ భూమి పూజ కార్యక్రమం
- హాజరైన మంత్రులు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే పార్థసారథి, సోమిశెట్టి, కేఈ ప్రభాకర్
- 77 ఎకరాల్లో మొదటిదశ నిర్మాణం రూ. 6.9కోట్లతో మూడు నెలల్లోనే పార్కును పూర్తి చేస్తామని వెల్లడి
- ప్రతి చేనేతకు 365 రోజులపాటు పని కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు ధ్యేయం
- చేనేతల బ్రతుకులు మార్చాలన్నదే నా లక్ష్యం..
- ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్/అర్బన్, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి ఎప్పుడూ నెగిటివ్ ఆలోచనలు ఏమాత్రం ఉండవు.. ఆయన పాజిటివ్‌తోనే అన్నీ ఆలోచిస్తారు.. అసెంబ్లీలోనైనా, సెక్రటేరియట్ లోనైనా తమను ఎప్పుడు కలిసినా ఎమ్మిగనూరు ప్రాంత ప్రజల గురించి, అభివృద్ధి గురించే బీవీ ఎల్లప్పుడూ ఆలోచిస్తుంటారు. కేవలం కూటమి ప్రభుత్వం ఏర్పడిన 11 నెలల్లో నే..పట్టుదలతో టెక్స్‌టైల్‌పార్కును సాధించి బీవీ తన కలను సాకారం చేసుకున్నారు' అంటూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి టీజీ భరత్, బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌లు తెలిపారు. మంగళవారం ఎమ్మిగనూరు మండలం, బనవాసి గ్రామం జవహర్ నవోదయ దగ్గర మెగా టెక్స్‌టైల్ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వీరితో పాటు రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి,

మిగతా 2లో



## ఎంఎస్ఎంఈల పార్కుల ఏర్పాటుకు స్థలాలు గుర్తించండి

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటుకు ప్రభుత్వ స్థలాలు గుర్తించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి ఆర్డీవోలు, తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఇంటిగ్రేటెడ్ రూరల్‌ఎనర్జీ ప్రోగ్రాం లో భాగంగా ప్రభుత్వ భూముల స్థల సేకరణ పై ఆర్డీవోలు, తహశీల్దార్లతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్,

మిగతా 2లో



వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఆర్డీవోలు, తహశీల్దార్లతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

## అవుల మంద పై పెద్దపులి దాడి

**వెలుగోడు,మేజర్‌న్యూస్ :** తెలుగుగంగ ప్రాజెక్టు వద్ద పెద్దపులి ఓ ఆవు,దూడ పై దాడి చే సిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన ఎన్టీఆర్ జలాశయం మద్రాస్ కాలువ వద్ద పంట పొలాల్లో ఆవుల మందపై పెద్ద పులి దాడి చేసిందని,పెద్ద పులి దాడి చేసి ఒక ఆవును చంపగా మళ్లీ మంగళవారం ఉదయం 20 రోజుల ఆవు దూడను చంపిందన్నారు. ఈ విషయాన్ని అటవీ అధికారుల కు తెలిపారు. వరుస దాడుల వల్ల భయాందోళనలకు గురవుతున్నామని రైతు సేవా నాయక్ బుధవారం అధికారుల ముందు ఆవేదన వ్యక్తం చేశాడు. అటవీ అధికారులకు పెద్ద పులి నుంచి రక్షించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు.

## మట్టి మిద్దె కూలి ఇద్దరు కూలీలు మృతి

2లో

### మమ్మల్ని ఆరోగ్య కేంద్రంలో

## పారిశుద్ధ్య కార్మికుల్లాగానే కొనసాగించాలి

- సామాజిక ఆరోగ్య కేంద్రంలో కార్మికులను తొలగించడంతో కన్నీరు మున్నీరవుతున్న పారిశుద్ధ్య కార్మికులు
- కరోనా సమయంలో ప్రాణాలకు సైతం లెక్కచేయకుండా, కుటుంబాలకు దూరంగా ఉండి పారిశుద్ధ్య పనులు చేశాం..
- సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట ప్లాస్టిక్ కవర్లో పురుగుల మందుతో ధర్నా



ప్లాస్టిక్ కవర్లో పురుగుల మందుతో ధర్నా చేస్తున్న కార్మికులు

### 6 వేల జనాభాకు నాలుగు ట్యాంకర్లతో

## నీటి సరఫరా సరిపోయేనా..?

- నీటి ట్యాంకర్లతో అగ్రహారంకు త్రాగునీటి సరఫరా
- సరిపోవడం లేదని బావులు, బోర్లను ఆశ్రయిస్తున్న గ్రామస్తులు



పొలం దగ్గరనుంచి దొబ్బుడు బండ్లపై నీటిని తీసుకువస్తున్న వృద్ధుడు

నీటి ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న ప్రజలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** అగ్రహారం గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామానికి త్రాగునీరు అందించే బోర్లకు నీరు అందక పోవడంతో గ్రామానికి నీటి కష్టాలు వచ్చిపడ్డాయి. గ్రామంలోని బీసీ కాలనీ, ఎస్సీ కాలనీలతో పాటు పలు కాలనీలలో త్రాగునీటి సమస్య తీవ్రమైంది. గ్రామంలో6000మంది జనాభా ఉన్నారు. నీటి సమస్య కారణంగా గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న బావులు, బోర్ల నుంచి నీటిని దొబ్బుడు బడ్లపై బిందెలతో నీటిని తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆర్డబ్ల్యుఎస్ అధికారులు, గ్రామ పంచాయతీ

మిగతా 2లో

# బీవీ కృషితోనే టెక్స్‌టైల్స్ పార్కు కల సాకారమైంది

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీమంత్రి కేఈ ప్రభాకర్ లు హాజరయ్యి టెక్స్‌టైల్‌పార్కుకు భూమి పూజ కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ రేఖారాణి మాట్లాడుతూ ఈ ప్రాంత పరిశ్రమల కోసం ఉంచుకున్న స్థలాన్ని గతంలో వైసిపి నాయకులు ప్లాట్లుగా మార్చడం జరిగిందన్నారు. అయితే చేనేతల బాగుకోసం టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు కోసం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఎంతగానో శ్రమించాడని తెలిపారు. 3500 మంది చేనేతలు ఉన్నా కూడా ఇక్కడ సొసైటీలు లేవు. దీనివల్ల ప్రభుత్వం నుంచి ఎలాంటి స్కీమ్స్ రాలేవని చెప్పారు. రానున్న రోజుల్లో అర్హులైన చేనేతులందరికీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఐడీ కార్డులు లభిస్తాయన్నారు. జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా మాట్లాడుతూ దాదాపు 3వేలమందిచేనేతలు సొసైటీలో భాగస్వాములు కాలేదు, వీరంతా సొసైటీ కింద రిజిస్టర్డ్ కాగలిగితే ఉద్యోగాల కల్పన సాధ్యమవుతుందని వెల్లడించారు. మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ ఎమ్మిగనూరుకు ఇలాంటి పరిశ్రమను తీసుకురావడం అంతా ఆషామాషీ కాదని, ఎమ్మెల్యే బీవీ వెంటపడి చేయించుకున్నారని తెలిపారు. 77 ఎకరాల్లో కొంత స్థలంలో మొదటిదశలో రూ. 6.9 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న టెక్స్‌టైల్ పార్క్ కేవలం మూడు నెలల్లోనే పూర్తయ్యేలా చూస్తామన్నారు. అంతే కాకుండా ఈ పార్కులో ఉత్పత్తి అయిన వస్త్రాలను టీటీడీ దేవస్థానంలో శాలువాలు కొనుగోలు అయ్యే విధంగా, అలాగే చేనేత వస్త్రాల మంచి మార్కెటింగ్ కోసం తనవంతు కృషి చేస్తానని మంత్రి టీజీ భరత్ హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా విజినరీ సీఎం చంద్రబాబు పనిచేస్తున్నట్లు తెలిపారు. మంత్రి సవిత మాట్లాడుతూ.. చేనేత అంటే తెలియని, కనీసం పోగు అంటే కూడా తెలియని వైసీపీ పార్టీ నాయకులు రాష్ట్రంలో ఉండడం మన దౌర్భాగ్యమని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతోనే చేనేతలకు స్వర్ణ యుగం వచ్చిందన్నారు. చేనేతల కష్టాలు తెలిసిన గొప్ప నాయకుడు యువనేత నారా లోకేష్ అని, ప్రధానమంత్రి మోదీ సహకారంతోనే రాష్ట్రానికి రూ. 348 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. సొసైటీలో రిజిస్టర్డ్ అయిన అర్హత ఉన్న ప్రతి చేనేతకు 90 శాతం సబ్సిడీతో చేనేత పరికరాలు ఇస్తామన్నారు. రాష్ట్రంలో ప్రతి చేనేతకు 365 రోజులపాటు పని కల్పించడమే లక్ష్యంగా చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. టెక్స్‌టైల్ పార్కును తొందరగా పూర్తిచేసి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించారు. రాజధాని అమరావతి, పోలవరం నిర్మాణంతోపాటు రూ.4వేల పెన్షన్ ఇచ్చాం, దీపం పథకం కింద ఉచిత సిలిండర్ ఇచ్చాం, ఉచిత ఇసుకవంటిఇచ్చిన హామీలన్నీఇప్పటికే నెరవేర్చామన్నారు. ఎమ్మిగనూరు మరింత అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డికి ప్రజలందరి సహకారం కావాలని మంత్రి కోరారు.మంత్రిఫారూక్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు అభివృద్ధి కోసం, ప్రజల కోసం పార్టీ కార్యకర్తల కోసం దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి ఎంతో పరితపించేవాడని, ఆయన అడుగుజాడల్లోనే బీవీ జయనాగేశ్వరరెడ్డి పయనిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి జరగడం లేదంటూ గగ్గోలు పెడుతున్నారని, అభివృద్ధి అంటే ఎలా ఉంటాదో ఒక్కసారి ఎమ్మిగనూరుకు వచ్చి చూడాలని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వైసీపీ నాయకులకుచురకలు అంటించాడు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడవకముందే కర్నూలు జిల్లా ఎమ్మిగనూరుకు టెక్స్‌టైల్ పార్క్ రావడం సంతోషించదగ్గ విషయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్‌ల సారథ్యంలో కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణం, పోలవరం పనులతో పాటు వెనుకుబడిన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు కావడం ఎంతో ఆనందించదగ్గ క్షణాలన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి వైయస్ జగన్ కు నిద్ర కూడా పట్టడం లేదని ఎద్దేవ చేశారు. కొన్నేళ్ల నుంచి ఎమ్మిగనూరులో చేనేతల జీవనశైలి ఎంతో క్లిష్టతరంగా ఉందన్నారు. 2004లో మా తండ్రి బీవీ మోహన్ రెడ్డి టెక్స్‌టైల్ పార్కును తీసుకొస్తే.. దాన్ని అప్పటి సీఎం వైఎస్సార్ పులివెందులకు తరలించకుపోయాడని, ఆ తరువాత 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తాను చేనేతల భవిష్యత్తు కోసం మళ్లీ టెక్స్‌టైల్ పార్కును తీసుకొస్తే.. దాన్ని కూడా వైసీపీ నాయకులు 2019లో కొందరి స్వార్థం కోసం ప్లాట్లుగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎమ్మిగనూరులో మెగాటెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించడంతోపాటు సీఎం చంద్రబాబు ఆశీర్వాదం, యువనేత నారా లోకేశ్, రాష్ట్ర మంత్రులు సబితా, టీజీ భరత్‌ల సహకారంతోనే ఎమ్మిగనూరుకు మెగా టెక్స్‌టైల్ పార్కు సాధ్యమయ్యిందన్నారు. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ మన ప్రాంత చేనేతల కష్టాలను తెలుసుకుని ఆనాడు ఆయన ఇచ్చిన హామీ మేరకే 11 నెలల్లోనే నా తండ్రి దివంగత మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి కల నెరవేరిందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి, ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్, కర్నూలు జిల్లా బీజేపీ అధ్యక్షులు రామకృష్ణ, రాష్ట్ర తెలుగురైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, జనసేన పార్టీ నాయకులు, టీడీపీ కార్యకర్తలు, చేనేత కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.


పార్కు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రులు

## 6 వేల జనాభాకు నాలుగు ట్యాంకర్లతో నీటి సరఫరా సరిపోయేనా..?

(మొదటి పేజీ తరువాయి)

అధికారలు కలిసి గ్రామంలో నెలకొన్న నీటి సమస్యను పరిష్కరించేందుకుగాను పంచాయతీ నిధులతో గ్రామానికి నాలుగు నీటి ట్యాంకర్ల ద్వార నీటిని సరఫరా చేస్తున్నారు. అయినప్పటికి ఆ నీరు చాలక పోవడంతో గ్రామ శివార్లలోని బావులు, బోర్ల నుంచి నీటిని దొబ్బుడు బండ్ల పై తీసుకువస్తున్నారు. అయితే పంచాయతీ అధికారులు ఏర్పాటు చేసిన నీటి ట్యాంకర్లు గ్రామస్థులకు ఎంత మాత్రం సరిపోవడం లేదని మరిన్ని నీటి ట్యాంకులను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటుకు స్థలాలు గుర్తించండి

(మొదటి పేజీ తరువాయి)

డీఆర్వో రామునాయక్, నంద్యాల, ఆత్మకూరు, డోన్ ఆర్డీవోలు విశ్వనాథ్, నాగజ్యోతి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి మాట్లాడుతూ ఎంఎస్ఎంఈ పార్క్‌ల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూముల స్థల సేకరణ చేపట్టాలన్నారు. పాణ్యం, సుగాలిమెట్ట ప్రాంతాలలో 50 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, డోన్ మండలం ఉంగరాలగుట్ట ప్రాంతంలో కూడా 100 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉందని సంబంధిత ప్రాంతాలలో ఎంఎస్ఎంఈ పార్క్స్ ఏర్పాటు చేసే సాధ్యాసాధ్యాలపై ఎపిఐఐసి జోనల్ మేనేజర్‌తో కలిసి పరిశీలించాలని నంద్యాల, డోన్, ఆర్డీవోలను ఆదేశించారు. రిలయన్స్ కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు జిల్లాలో 5వేల ఎకరాలను గుర్తించి నివేదికలు ఇవ్వగా అందులో 765 ఎకరాల్లో ఏర్పాటు చేయడానికి రిలయన్స్ సంస్థ నుంచి అంగీకారం రావడం జరిగిందన్నారు. అందులో గడివేములలో 300 ఎకరాలు, చాగలమర్రిలో 105ఎకరాలు, రుద్రవరంలో 190 ఎకరాలు, ఆళ్ళగడ్డలో 170 ఎకరాలు ఉన్నాయని సదరు భూముల్లో ఎలాంటి ఆక్రమణలు ఉన్నా క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.

## మట్టి మిద్దె కూలి ఇద్దరు కూలీలు మృతి

– మిద్దె మీద మట్టి తొలగిస్తుండగా ప్రమాదం


మృతదేహం వద్ద రోధిస్తున్న బంధువులు

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఆర్ పాంపల్లి గ్రామంలో మట్టి మిద్దె కూలి ఇరువురు కూలీ మృతి చెందినట్లు ఉయ్యాలవాడ ఎస్ఐ బీటీ వెంకటేశ్వర్లు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పాంపల్లి గ్రామంలో తిరుపాల్ అనే వ్యక్తికి చెందిన మట్టి మిద్దెపై మట్టిని తొలగించడానికి ఆళ్ళగడ్డ మండలం ఎస్ లింగందిన్నె గ్రామానికి చెందిన 7 మంది కూలీలు మట్టి మిద్దె పని నిమిత్తం పాంపల్లికి వచ్చారు. పని ప్రారంభించిన కొద్దిసేపటికే మట్టి మిద్దె ఒక్కసారి కూలిపోవడంతో యోనా, నారాయణ అనే వ్యక్తులు మట్టికింద కూరుకుపోయి అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన వారు తీవ్ర గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షత గాత్రులు బాబు, కుమార్‌లను ఆళ్ళగడ్డ ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసంతరలించారు.పోస్టుమార్టం అనంతరం చనిపోయిన నారాయణ, యోనా మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఆళ్ళగడ్డ రూరల్ సీఐ మురళీధర్‌రెడ్డి ప్రమాదస్థలాన్నిసందర్శించారు. ఈ ప్రమాదంపైకేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


గాయపడ్డ వ్యక్తి

## మమ్మల్ని ఆరోగ్య కేంద్రంలో పారిశుద్ధ్య కార్మికుల్లాగానే కొనసాగించాలి

**వెల్దుర్తి ,వెల్దుర్తి రూరల్ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రంలో 2019 పాత భవనం ఉన్న కాలము నుండి కృష్ణవేణి, రాధా, ప్రశాంతి ఈ ముగ్గురు దళిత మహిళలు శానిటేషన్ వర్కర్లుగా కాంట్రాక్టు పద్ధతిన నియమించబడి పారిశుద్ధ కార్మికులుగా పనిచేస్తున్న విషయం ప్రజలకు తెలిసిన విషయమే, కరోనా సమయంలో ప్రాణాలకు సైతం లెక్క చేయకుండా కుటుంబాలకు దూరంగా ఉండి పారిశుద్ధ్య పనులతో పాటు రోగులకు సేవలందించా మని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత అధికార పార్టీ పాలన ప్రారంభమైన నాటి నుంచి మాకు కష్టాలు తప్పడం లేదన్నారు. కొందరు దళిత సామాజిక వర్గంలోని వారే ఈ ముగ్గురు మహిళా కార్మికులను తొలగించి తమవారిని నియమింపజేసుకోవాలని కుట్ర పన్నుతున్నారన్నారు. ఇందులో భాగంగా గురువారం వీరు పనిచేస్తున్న కాంట్రాక్ట్ కంపెనీ చైతన్య జ్యోతి వెల్ఫేర్ సొసైటీ కాంట్రాక్టర్ శివప్రసాద్ ఇక మీరు మానుకోవాలంటూ ప్రశాంతి, రాధ, కృష్ణవేణిలకు ఆదేశాలు ఇవ్వడం జరిగిం దన్నారు. దీంతో ఈ ముగ్గురు మహిళలు దిక్కు తోచక పురుగు మందు డబ్బా తీసుకుని పిల్లల్ని వెంట బెట్టుకుని ఆసుపత్రి ఎదుట తమకు న్యాయం చేయాలంటూ ఆవేదన వ్యక్తం చేశారు.




బాధిత మహిళల మాటల్లో వింటే మేము2019 నుంచి ఆసుపత్రిలో చిన్న సమస్య లేకుండా బాగా పని చేసుకుంటూ వచ్చాము. కరోనా సమయంలో తమ కుటుంబసభ్యులు, చుట్టు ప్రక్కల వారు సైతం తమను దూరంగా ఉంచుతున్నా కరోనా పేషెంట్లతో కలిసి ఆసుపత్రిలో విధులు నిర్వహించాము. భర్తలు పనిచేయకుండా తాగుడుకు బానిసలైనా పిల్లల్ని, ఇంట్లో పెద్దల్ని పోషించుకుంటూ వచ్చామ న్నారు. ఏది ఏమైనా పై అధికారులు స్పందించి మమ్మల్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని పారిశుద్ధ్య కార్మికులుగా కొనసాగించాలని వేడుకుంటు న్నామన్నారు.

## నవధాన్యాల సాగుపై రైతులు దృష్టి సారించాలి

వెంకటాపురం యూనిట్ ఇంచార్జ్ ఎన్.అశోక్‌కుమార్

**డోన్, మేజర్‌న్యూస్:** నవధాన్యాల సాగుపై రైతులు దృష్టిసారించాలని వెంకటాపురం యునిట్ ఇంచార్జ్ ఎన్.అశోక్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం గ్రామ పెద్ద పవన్‌కుమార్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగరాజు, విహెచ్‌ఏ వెంకటరాముడు, విఓఏ మదుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనిట్ ఇంచార్జ్ అశోక్‌కుమార్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ నినాదాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించామన్నారు. ఖరీఫ్ 2025 సంవత్సరంలో ప్రణాళికలలో సేకరించవలసిన వాటిపై రైతులకు వివరించారు. అదేవిధంగా ఏటిఎం మోడల్, ఏ–గ్రేడ్ మోడల్ గురించి వివరించి, కిచెన్, గార్డెన్ గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. పిఎండిస్ నవధాన్యాలు పొలంలో వేసుకోవడం వలన రసాయన ఎరువుల వాడకం ఉండదని, ప్రధాన పంటకు కావలసిన అన్ని రకాల పోషకాలు భూమి నుండి అభిస్తాయని, భూమి కోతకు గురికాకుండా ఉంటుందని, భూమిలో నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**డోన్, మేజర్‌న్యూస్:** నేడు డోన్, బేతంచెర్ల జాతీయ రహదారి పనులు జరుగుతున్నందున ఇండస్ట్రీయల్ సబ్‌స్టేషన్‌కు వెళ్ళే 33కెవి విద్యుత్ లైన్ షిఫ్టింగ్ కారణంగా ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు ఇండస్ట్రీయల్ సబ్‌స్టేషన్ పరిధిలోని ధర్మవరం, కన్నపకుంట, చింతలపేట, గోసానిపల్లె గ్రామాలతో పాటు కోట్లవారిపల్లె మరియు ఇండస్ట్రీయల్‌కు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, రైతులకు సరఫరా చేసే త్రీఫేస్ విద్యుత్ తెల్లవారుజామున 3:00 గంటల నుంచి 10:00 గంటల వరకు మరియు సాయంత్రం 5:00 గంటల నుండి 7:00 గంటల వరకు సరఫరా ఇవ్వడం జరుగుతుందని రూరల్ విద్యుత్ ఏఈ నాగేశ్వరరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున రైతులు, ప్రజలు, విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సరఫరాలో ఏర్పడే అంతరాయానికి విద్యుత్ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని కోరారు.

# సీత తన జీవితాన్ని మొత్తం శ్రీరామునికే అంకితం చేసింది

### – విహెచ్‌పి మాతృశక్తి జిల్లా కో..కన్వీనర్ మాళిగి పావని



సీతారాముల పూజలో మాళిగి పావని, మహిళలు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** మహా పవిత్రత అయిన సీతా దేవి తన జీవితాన్ని మొత్తం శ్రీరామునికే అంకితం చేసిందని విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పి) మాతృశక్తి జిల్లా కోకన్వీనర్ మాళిగి పావని అన్నారు. విహెచ్‌పి మాతృశక్తి ఆద్వర్యలలోమంగళవారం ఉల్చాల వై రోడ్డు జంక్షన్ వద్ద వాసవి నగర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సీతానవమి సందర్భంగా సీతారాముల పూజా కార్యక్రమం విహెచ్‌పి జిల్లా సహ సత్సంగ కన్వీనర్ కృష్ణ పరమాత్మ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య వక్తగా హాజరైన మాళిగి పావని మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రచించిన భారతీయ జీవన గ్రంథం శ్రీ మద్రామాయణం అని ఆ రామాయణంలో సామాన్య మానవ జీవన ఆదర్శవంతంగా ఎలా ఉండాలో నేర్పించిందన్నారు. భార్యభర్తల అనుబంధం ఎలా ఉండాలో సుస్పష్టంగా రామాయణం తెలియజేసిందన్నారు. 14సం॥లు వనవాసం అనుభవించడానికి సిద్ధపడిన రామునితో పాటు వనవాసానికి తానూ వస్తానని అనగా రాముడు సీత నవ్వు రాజపుత్రికవు, సుకుమారివి నారచీరలు ధరించి అడవిలో కందమూలాలు తింటూ కాలినడకన ప్రయాణిస్తూ జీవించాలని అందువల్ల నీవు అయోధ్యలోనే నివసించమన్న శ్రీరాముని మాటకు సీతాదేవి ప్రభూ భర్త ఎక్కడో భార్యకు అక్కడే స్వర్గం, రాజప్రసాదం అన్న మాటతో తన పాతివ్రత్యాన్ని ప్రదర్శించిందన్నారు. నేటి హిందూ మహిళలు కూడా భర్త కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ సంసారాన్ని, పిల్లలను వృద్ధిలోకి తేవాలన్న సందేశం రామాయణంలోని సీతాదేవి ద్వారా తెలుసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శారద, హేమలత, ఇతర మాతృమూర్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ అనుమతుల పై ప్రజాభిప్రాయ సేకరణ




మాట్లాడుతున్న దృశ్యం

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** అభిషేక్ మినరల్స్ సిలికా మరియు క్వార్ట్‌జైట్ గని మైనింగ్ పనుల విస్తరణకు మండల పరిధిలోని కేతవరం పొలిమేరలో ఉన్న సర్వేనంబర్ 288/పి విస్తరణపై పర్యావరణ అనుమతులపై మంగళవారం అభిషేక్ మినరల్ సిలికా సాండ్ మరియు క్వార్ట్‌జైట్ ప్రాంతం పరిధిలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఆర్డీఓ సందీప్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇంజనీర్ కిషోర్‌రెడ్డి, మండల తహశీల్దార్ విద్యాసాగర్, ప్రజా సంఘాల పర్యావరణ వేత్తల ఆద్వర్యంలో నిర్వహించారు. ప్రస్తుతం క్వారీ లీజ్ ప్రాంతం 20.242హెక్టార్లలో సిలికా సాండ్ మరియు 9,196టిపిఏల నుండి 4,27050టిపిఏలకు విస్తరించడానికి అభిప్రాయ సేకరణ జరుగుతుందని తెలిపారు. అందుకు కేతవరం గ్రామ సర్పంచ్ మరియు ప్రజలు గ్రామంలో అభివృద్ధి పనులు జరగాలని ఎక్కువ శాతం ప్రభుత్వ భూమి ఉన్నందువలన గ్రామంలోని ప్రజలు సాగు చేసుకుని జీవిస్తున్నారని వారి పంటలకు ఎలాంటి నష్టం జరుగకుండ బ్లాస్టింగ్ పనులు చేయాలని, కొండ ప్రాంతం ఏరియా కావున మూగజీవాలకు అడవి జంతువులకు పచ్చియ బయలు ఏర్పాటు చేసి చెట్లను పెంచాలన్నారు. పురాతన రాతి చిత్రాలు ఆనవాళ్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండ జాగ్రత్తలు తీసుకోవాలని పురాతనమైన రాతిబావి శివాలయం ఉన్నదని ఆ ప్రాంతంలో పార్కు అభివృద్ధి చేయాలన్నారు. కేతవరం నుంచి కనమడకల గ్రామానికి రాకపోకలకు రహదారి ఇబ్బంది ఉందని రోడ్డు నిర్మించాలన్నారు. పాఠశాల అభివృద్ధి కొరకు గ్రౌండ్ వంటి అభివృద్ధి పనులను చేయాలని తెలిపారు. అనంతరం కనమడకల గ్రామస్తులు మాట్లాడుతూ గతంలో ఏర్పాటు చేసినప్పుడు గ్రామంలో అభివృద్ధి పనులు చేపడతామని ఇంతవరకు చేపట్టలేదని రైతులకు ఇబ్బంది కలుగుతుందని, పొలాలు కోల్పోయిన ప్రతి ఇంటికి ఉద్యోగం కల్పిస్తామని, మొక్కలు పెంచుతామని ఇప్పటివరకు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేదని దీంతో రైతులకు నష్టం వాటిల్లుతుందని తెలిపారు. అనంతరం పర్యావరణ వేత్తలు తమ అభిప్రాయాలు తెలియజేస్తూ పర్యావరణానికి ఎటువంటి నష్టం వాటిల్లకుండ జాగ్రత్తలు తీసుకుని గ్రామాలను అభివృద్ధి చేయాలని అన్నారు. అభిప్రాయాలను వీడియో రూపంలో రికార్డ్ చేశామని ఉన్నతాధికారులకు నివేదికలు పంపుతామని అధికారులు తెలిపారు. తదనంతరం కంపెనీ యాజమాన్యం వారు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను గ్రామాల్లో నెరవేర్చి పర్యావరణానికి, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ వేత్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** ఈ నెల 20న దేశ వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కర్ణ తెలిపారు. మండలంలోని పారుమంచాల ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తలో కలిసి డా.మౌనికకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను తెగించి ప్రజల ప్రాణాలు కాపాడారని అన్నారు. నిత్యం ప్రజలతో కలిసి ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పని చేశారని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని లేబర్ కోడ్ రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ సంస్థలో ప్రైవేటీకరణ అమ్మకాన్ని ఆపాలని ప్రజా సంపదను కాపాడాలని అన్నారు. ఈ నెల 20న నిర్వహించే సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆశా కార్యకర్తలు ప్రమీళ, లక్ష్మీదేవి, బాలమ్మ, జయమ్మ, రాణమ్మ, తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

## ఎంఎల్‌హెచ్‌పి–సిహెచ్‌ఓలు బహిరంగ క్షమాపణ చెప్పాలి



డా.భగవాన్‌దాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న సూపర్‌వైజర్, ఏఎన్‌ఎం క్యాడర్ సిబ్బంది

**మహానంది, మేజర్‌న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పి–సిహెచ్‌ఓలు ఆల్ సూపర్‌వైజర్ క్యాడర్ సిబ్బంది, ఏఎన్‌ఎంలకి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆ హోదా సిబ్బంది డిమాండ్ చేశారు. మంగళవారం మహానంది మండలంలోని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వారిపై ఫిర్యాదుతో కూడిన వినతిపత్రాన్ని సిబ్బంది డా.భగవాన్‌దాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధులలో మాపై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. విధులను తామే నిర్వహిస్తున్నామని సూపర్‌వైజర్ క్యాడర్ సిబ్బంది ఎవరు విధులు నిర్వహించడం లేదంటూ వారు మాట్లాడటం సరైన పద్ధతి కాదని అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మాపై చేసిన అసత్య ఆరోపణలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

## సబ్ కెనాల్ ఏర్పాటు చేయాలి



వినతి పత్రం ఇస్తున్న రైతులు

**దేవనకొండ మేజర్ న్యూస్ :** మండల ఫరిదిలోని గుండ్ల కొండ దగ్గర ఉన్న హంద్రీ నివా ప్రధాన కాలువకు సబ్ కెనాల్‌ర్పాటు చేయాలని మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి నర్సారావ్ అధ్యక్షతన ఎపి రైతు సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో మండలంలోని రైతులతో కలిసి దేవనకొండ తహశీల్దార్ కార్యాలయం నందు పత్తికొండ ఆర్డీఒ భరత్ నాయక్‌కు వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవన కొండ మండలంలో హంద్రీ నివా ప్రధాన కాలువ ద్వారా దాదాపు 46 వేల ఎకరాల ఆయకట్టుకు సాగు నీరు సరఫరా అవుతున్నప్పటికీ దాదాపు 75 శాతం గ్రామాల రైతాంగానికి సాగు నీరు అందకపోవడం సిగ్గుచేటన్నారు.కాబట్టి రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గుండ్లకొండ దగ్గ సబ్ కెనాల్ ఏర్పాటు చేసి సంభందిత రైతాంగానికి సాగు నీరు మళ్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సురేష్,వెంకటేష్,వీరాంజనేయులు,మాబుహుశేని, చిరంజీవి,ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



**గడివేముల మేజర్ న్యూస్ :** గడివేముల మండల కేంద్రమైన గడివేములోని ఆశా వర్కర్లు తమ డిమాండ్లను నెరవేర్చాలని వైద్యాధికారి కిరణ్ కుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపుతో దేశవ్యాప్తంగా మే 20న జరుగుతున్న జరిగే సమ్మెలో ఆశా వర్కర్లు పాల్గొని తమ డిమాండ్లను నిర్మించుకోవాలని తెలిపారు. లేబర్ కోడ్సు ను రద్దు చేయాలి, కనీసం వేతనాలు 28 వేల రూపాయలు చెల్లించాలి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లని ఆశాలుగా మార్చాలి, ఒప్పంద జీవో విడుదల చేయాలి, ఆశా నియామకాలు ప్రభుత్వమే చేపట్టాలి, సంక్షేమ పథకాలు అమలు చేయాలి, పిహెచ్సి మీటింగ్ లకు టీఏ,డీఏలు ఇవ్వాలి, ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేయించరాదు. తమ డిమాండ్ల సమస్యలను నెరవేరేవరకు పోరాటం చేస్తామని ఆశ వర్కర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు చెన్నమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## యథేచ్ఛగా అక్రమ ఇసుక తరలిస్తున్న వైనం..

### రోజు పదుల సంఖ్యలో రవాణా...చోద్యం చూస్తున్న అధికారులు...



**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలంలో అక్రమ ఇసుక రవాణా జోరందుకుంది.మండలంలో జె.హొసల్లి,బల్లూరు,గూళ్యం గ్రామాల నుండి పగలు,రాత్రి తేడా లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు.వీరు రైతుల పొలాల్లో తరలిస్తూ రైతులను ఇబ్బందులు కు గురి చేస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాపై రెవెన్యూ అధికారులు కు విన్నవించినా తహశీల్దార్ నజీర్ బేగం దృష్టికి తీసుకెళ్లగా రెండు,మూడు రోజులు వేదావతి నదిలో విఆర్ఏ ని కాపలాగా పెట్టగా తర్వాత యధావిధిగా రవాణా జరుపుతున్నారు. రోజుకు 40 నుండి 50 ట్రాక్టర్ లు రోజుకు నాలుగు నుండి ఐదు ట్రిప్పులు చింతకుంట,అర్దగేరి,రామదుర్గం గ్రామాల మీదుగా సోలార్ ఫ్యాన్ లకు,గాలి మరలకు తరలిస్తున్నారని రెవెన్యూ,పోలీసులు ట్రాక్టర్ లపై చర్యలు తీసుకోవాలని అన్నారు.రోజుకు నలబై నుండి యాబై ట్రాక్టర్ లు పొలాల మీదుగా తరలిస్తుండడంతో భూములు గట్టి పడి సాగు చేయడానికి ఇబ్బందిగా తయారు అవుతుందని అన్నారు.కావున అక్రమ ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## బాధితులను పరామర్శించిన ఎస్‌వి మోహన్‌రెడ్డి



**కర్నూలు, మేజర్‌న్యూస్ :** ఆదోని వాసులు శ్రీశైలం దర్శనం చేసుకుని తిరిగి వస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదానికి గురైన విషయం పాఠకులకు విధితమే. ఈ ప్రమాదంలో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, టీటీడి మాజీ బోర్డు మెంబర్ సీతారామరెడ్డితో పాటు పలువురు పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామని బాధితులకు భరోసానిచ్చారు.

సూర్య
www.suryaa.com



# మహిళల సంరక్షణే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి




ఉచిత కుట్టుమిషన్‌ల కేంద్రం ప్రారంభిస్తున్నా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

**గడివేముల మేజర్ న్యూస్ :** మహిళలు స్వయం ఉపాధితో రాణించాలని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గడివేములలో బీసీ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ సహకారంతో మండల పొదుపు ఐక్య సంఘం భవనములో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మంగళవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా గౌరు చరిత రెడ్డి మాట్లాడుతూ మహిళల సంరక్షణనే ధ్యేయంగా వారికి స్వయంగా ఉపాధి కల్పించడం లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలలో మహిళలకు పెద్దపీట వేస్తూ అభివృద్ధిలో భాగంగా. ఈ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ సుమారు వంద రోజులు ఉంటుందని అన్నారు. ప్రభుత్వం ట్రైనర్ని ఏర్పాటు చేసి మొదటి విడతగా ఉదయం 50 మంది, మధ్యాహ్నం 50 మంది కి శిక్షణ ఇస్తున్నారని, శిక్షణ కు 75 శాతం హాజరున్న వారికీ ఎదు వేల రూపాయల విలువగల కుట్టు మిషన్ ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందన్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న తర్వాత రెండు, మూడు బ్యాచులు కూడా ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం లో ప్రతి ఇంటినుండి ఒక పారిశ్రామిక వ్యక్తిని తయారు చేయడం చంద్రబాబు ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమం లో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ రాజు, తహసీల్దార్ వెంకట రమణ, ఎంపీడీఓ వాసుదేవగుప్తా, ఏపీఎం నాగరాజు, మండల టీడీపీ కన్వీనర్ దేశం సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ వంగాల శ్రీనివాస రెడ్డి, కరిమద్దెల ఈశ్వరరెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ బత్తుల సుభద్రమ్మ, ఒడ్డు లక్ష్మీదేవి, కృష్ణ యాదవ్, శ్రీనివాస యాదవ్, రాజు నాయక్, గంగాధర్ రెడ్డి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కుట్టుమిషన్ శిక్షణ తీసుకుంటున్న మహిళలు పాల్గొన్నారు.

# సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఏపీసీపీఎస్‌ఈఏ రాష్ట్ర అధ్యక్షుడు బాజీపఠాన్ అన్నారు. మంగళవారం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రధాన డిమాండ్‌తో ఏపీసీపీఎస్‌ఈఏ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాల్లో ఆయా జిల్లాల కలెక్టర్లను కలిసి వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా సీపీఎస్ ఉద్యోగుల చైతన్యయాత్రలో నంద్యాల జిల్లా కలెక్టర్ తరుపున డీఆర్‌ఓ రామ్‌నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బాజీపఠాన్ మాట్లాడుతూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని, సీపీఎస్ ఉద్యోగులపై ఉన్న అక్రమ కేసులు ఎత్తి వేయాలని అన్నారు. ఒకటే సర్వీస్ అయినప్పుడు ఒకటే పెన్షన్ ఎందుకు ఇవ్వరని, సీపీఎస్, జీపీఎస్, యూపీఎస్‌ల పేరుతో రకరకాలుగా మోసం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరీమి రాజేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చూస్తున్నారని, ప్రభుత్వ ఉద్యోగ పోటీ పరీక్షల్లో నెగ్గి ఉద్యోగం సాధించామని, నామినేట్ చేయబడిన వారం కాదని, ఒకటే సర్వీస్ ఒకటే పెన్షన్ ఎందుకు ఇవ్వరని, అందరి ఉద్యోగుల్లా మమ్మల్ని ఎందుకు చూడటం లేదని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి మాట్లాడుతూ మూడు ప్రధాన డిమాండ్లతో ప్రభుత్వంకు విజ్ఞప్తి చేస్తున్నామని, చైతన్య యాత్ర పూర్తి అయ్యేలోపు మా సమస్యలు పరిష్కారం కాకపోతే సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించి ఆ రోజున విజయవాడలో పెన్షన్ మార్చ్ చేపట్టతామని తెలియజేశారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, గ్రీవెన్స్ కమిటీ చైర్మన్ రాంభూపాల్



డీఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర నాయకులు

మాట్లాడుతూ తొలి విడత చిత్తూరు నుంచి నంద్యాల వరకు 8 రాయలసీమ జిల్లాల్లో చైతన్య యాత్ర కార్యక్రమం జరుగుతుందని, పాత పెన్షన్ సాధించే వరకు ఉద్యమం ఉధృతం చేస్తూ ముందుకు వెళ్తామే తప్ప వెనుకడుగు వేసే ప్రసక్తేలేదని అన్నారు. 4 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తు ఏపీసీపీఎస్‌ఈఏ లక్ష్యమని అన్నారు. అనంతరం కార్యక్రమ వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ నరసింహ, నంద్యాల జిల్లా నాయకులు మద్దయ్య, ఈశ్వర్‌రెడ్డి, పుల్లయ్య నాయక్, నంద్యాల పట్టణ శాఖ కార్యవర్గ సభ్యులు నాగ వెంకటేశ్వర్లు, మహమ్మద్ రఫీ, జమీల్ అహమ్మద్, ప్రభాకర్‌రెడ్డి, చెన్నయ్య, ఏపీజీఈఏ నంద్యాల జిల్లా అధ్యక్షులు నాగేంద్రప్ప, ఏపీయుఎస్ జిల్లా అధ్యక్షులు విజయ్ భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించండి

## – డిఎం అండ్ హెచ్‌ఓ వెంకట రమణ




సమావేశంలో మాట్లాడుతున్న వె ంకట రమణ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** జిల్లాలో మలేరియా, డెంగ్యూ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని డిఎం అండ్ హెచ్‌ఓ వెంకట రమణ అన్నారు. మంగళవారం వెంకట రమణ అధ్యక్షతన ఎఫ్‌డిపి నుంచి మలేరియాకు రీడిప్లాయిడ్ అయిన మగ ఆరోగ్య కార్యకర్తలతో సమావేశాన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంసిహెచ్ బ్లాక్‌లో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు కీటక జనిత వ్యాధుల నియంత్రణకు ఎఫ్‌డిపి కార్యక్రమంలో పని చేస్తున్న మగ ఆరోగ్య కార్యకర్తలను మలేరియా ప్రోగ్రామ్‌కు రీ డిప్లాయిడ్ చేయడం జరిగిందన్నారు. తమకు కేటాయించిన సచివాలయాల్లో విధిగా పర్యటించి జ్వరం కేసులను వెంటనే గుర్తించి పరీక్షలు చేయాలన్నారు. మలేరియా, డెంగ్యూ గుర్తించిన వెంటనే ఆ ఇంటిలోని వ్యక్తులకు, చుట్టు ప్రక్కల వ్యక్తులకు రక్తపరీక్షలు చేయాలన్నారు. చుట్టు ప్రక్కల ఈడిస్‌లార్వల్ సర్వే ఢింభక నాశిని మందు పిచికారి చేయాలన్నారు. ఇళ్ళల్లో మందు పిచికారి, బయట పొగ మందు చేయించాలన్నారు. తదుపరి కేసులు రాకుండా చూడాలన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందిగా నిర్వహించాలన్నారు. మలేరియా అధికారి కామేశ్వరరావు మాట్లాడుతూ మలేరియా, డెంగ్యూ లక్షణాలను వివరించారు. మలేరియా, డెంగ్యూ ర్యాపిడ్ పరీక్షలను ఏవిధంగా చేయాలో తెలిపారు. మలేరియా చికిత్స విధానాన్ని వివరించారు. 2027 సంవత్సరం నుంచి మలేరియా ఎలిమినేషన్‌లో భాగంగా మూడు సంవత్సరాలు మలేరియా కేసులు రాకుండా చూడాలన్నారు. 2030వ సంవత్సరానికి మలేరియా రహిత భారతదేశంగా చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంఓ ఇన్‌చార్జి ఎస్ రామ విజయారెడ్డి, సబ్ యూనిట్ అధికారులు, మగ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న ఏఈ.నాగరాజు

**డోన్‌రూరల్, మేజర్‌న్యూస్‌:** ప్రతి ఒక్కరు వారి హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సామాజిక కార్యకర్త ఏఈ.నాగరాజు పేర్కొన్నారు. మంగళవారం డోన్ మున్సిపల్ కమీషనర్ సలహా మేరకు మున్సిపాలిటీ పారిశుద్య కార్మికులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త ఏఈ.నాగరాజు మాట్లాడుతూ చట్టాలపై జాగృతి కావాలని, ఇతరుల మోసపూరిత మాటలతో వ్యాపారస్తులు చేతులలో మోసపోకుండా ఎస్సి, ఎస్టి హక్కుల పరిరక్షణపై చైతన్యవంతులు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ మేస్త్రీ హరిప్రసాద్, డోన్ మున్సిపల్ సచివాలయ శానిటరీ సెక్రటరీలు కృష్ణారెడ్డి, సునీల్‌లు పాల్గొన్నారు.

# చల్లా రాజశేఖర్ రెడ్డిని పరామర్శించిన అవుకు మండల అధికారులు



చల్లా రాజశేఖర్ రెడ్డితో అవుకు మండల అధికారులు

**అవుకుమేజర్,న్యూస్‌:** తీవ్ర అస్వస్థకు గురై కోలుకొని క్షేమంగా వచ్చిన మండల ప్రజా పరిషత్ అద్యక్షులు శ్రీ చల్లా రాజశేఖర్ రెడ్డిని మండల అధికారులు, ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చల్లా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అస్వస్థకు గురైనప్పుడు నా ఆరోగ్యం బాగుపడాలని నా క్షేమం కొరకు దైవాన్ని ప్రార్థించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే నా ఆరోగ్యం మెరుగుపడటానికి కొంత సమయం పడుతుందని తెలిపారు.

# ఉర్దూ పోస్టుల భర్తీకి కృషి చేయండి




మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** డిఎస్సీలో బ్యాక్‌లాగ్ ఉర్దూ పోస్టుల భర్తీ చేయాలని ఏపీ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ అబ్దుల్ అజీజ్ కోరారు. ఈ సందర్భంగా స్థానిక టీడీపీ కార్యాలయంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్‌కు వినతి పత్రం అందించారు. రాష్ట్ర వ్యాప్తంగా 323 బ్యాక్‌లాగ్ ఉర్దూ పోస్టులు ఉన్నాయని డి రిజర్వ్ చేసి ప్రస్తుత డిఎస్సీ ద్వారా జనరల్ కేటగిరీ అభ్యర్థులతో భర్తీ చేయడానికి కృషి చేయాలని కోరారు. అలాగే ఉర్దూ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని కోరారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా డిఎస్సీని నిర్వహించకపోవడంతో ఈ ఉద్యోగాల కొరత నెలకొందన్నారు. ఇచ్చిన హామీ మేరకు డిఎస్సీ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం జారీ చేయడం జరిగిందన్నారు. ఉర్దూ ఉపాధ్యాయుల కొరత ఉన్నందున ఈ విషయాన్ని ముఖ్యమంత్రి, విద్యా శాఖ మంత్రితో చర్చించి భర్తీకి కృషి చేస్తానని అన్నారు. మైనార్టి సంక్షేమ శాఖ తరపున పట్టణంలో ఉర్దూ డిఎస్సీ శిక్షణ తరగతులు ఏర్పాటు చే శామని. మెటీరియల్స్ ఉచితంగా పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ స్కూల్స్ డిప్యూటి ఇన్స్పెక్టర్ అస్ఫుద్దీన్, అసోసియేషన్ నాయకులు ఇబ్రహీం, నౌమాన్, తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల లక్ష్యాన్ని ఎంచుకొని విద్యను అభ్యసించాలి



విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్

**మహానంది, మేజర్‌న్యూస్ :** విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఎంచుకొని పోటీ పరీక్షలలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిల్లా యువజన సంక్షేమ శాఖ అధికారి డాక్టర్ కె.వేణుగోపాల్ పేర్కొన్నారు. మహానంది సమీపంలోని వ్యవసాయ కళాశాలలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాశం, ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ సర్వీసెస్‌లో ఉద్యోగాల ద్వారా సమాజంలో అవసరమైన వారికి సేవ చేసే భాగ్యం కలుగుతుందని, విశేష అవకాశాలు ఉంటాయని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా విద్యలో రాణించాలని అన్నారు. ఐఏఎస్ అకాడమి డైరెక్టర్ కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ యూపీఎస్‌ఈ నిర్వహించే పరీక్షా విధానం, ప్రిలిమ్, మెయిన్స్, ఇంటర్వ్యూలపై అవగాహన కల్పించారు. పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ పోటీ పరీక్షలలో రాణిస్తూ మంచి ఉద్యోగ అవకాశాలను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధికల్పనా అధికారి సోమ శివారెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ విజయభాస్కర్, సెట్కూరు పర్యవేక్షకులు శ్యామ్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సుంకుల పరమేశ్వరీ అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు



**గడివేముల మేజర్ న్యూస్ :** మండలంలోని బూజునూరు గ్రామంలో మంగళవారం నాడు శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి ఊరుదేవర తిరునల్ మహొత్సవ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి శ్రీ సుంకుల పరమేశ్వరి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలు, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని సరైన సమయానికి వర్షాలు కురిసి పాడి పంటలతో గ్రామాల అభివృద్ధి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు పూలమాలతో శాలబాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వంగాల శ్రీనివాస్ రెడ్డి, దేశం నారాయణరెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**వైసిపి నాయకులు ప్రత్యేక పూజలు..**శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి ఊరుదేవర తిరుణాల మహొత్సవ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వైసిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి, శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, కర్నూల్ మేయర్ బి వై రామయ్య, నంద్యాల మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి శ్రీ సుంకుల పరమేశ్వరి అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సర్పంచ్ రాములమ్మ, వై శివరామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, రఘు మాధవరెడ్డి, ఎల్లారెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, ఉండుట్ల రవీంద్రనాథ్ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# నెలాఖరులోగా గృహ నిర్మాణాలు పూర్తి చేయాలి

- ఈడి తులసీదేవి, కమీషనర్ రమేష్ బాబు
- లబ్ధిదారుల ఖాతాల్లోకి అదనపు ఆర్థిక సాయం జమ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణంలో గృహాలు మంజూరై వివిధ దశల్లో నిర్మాణాలు నిలిచిన లబ్దిదారులకు అదరనపు ఆర్థిక సాయం అందించడం జరిగిందని, ప్రతి ఒక్క మే నెలాఖరుకంతా గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని మండల ప్రత్యేకాధికారి తులసీదేవి, కమీషనర్ రమేష్‌బాబులు సూచించారు. మంగళవారం ఆర్థికంగా ఇబ్బంది ఉండి గృహ నిర్మాణాలు నిలిపి వేసిన లబ్దిదారులకు అదనపు ఆర్థిక సాయాన్ని వారి ఖాతాల్లో జమచేయడంతో ఇంటింటికి తిరిగి ప్రత్యేకాధికారి, మున్సిపల్ కమీషనర్‌లు నెలాఖరు కంతా ఇల్లు పూర్తి చేసుకోవాలని లబ్దిదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ గృహాలు మంజూరై వివిధ నిర్మాణ దశల్లో ఉన్న లబ్దిదారులకు అదనపు ఆర్థిక సాయాన్ని వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. బిసి, ఎస్సీ లబ్దిదారులకు రూ. 50వేలు, ఎస్టీ లబ్దిదారులకు రూ. 75వేలు, పివిటిజి లబ్దిదారులకు రూ. లక్ష అదనపు ఆర్థిక సాయాన్ని వారి ఖాతాల్లో మంగళవారం జమచేశామన్నారు. ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరు గృహ నిర్మాణాన్ని మే 31వ తేదిలోగా పూర్తి చేసుకోవాలని అవగాహన కల్పించామన్నారు. ప్రతి లబ్దిదారుడు అదనపు ఆర్థిక సాయాన్ని సద్వినియోగం చేసుకోని గృహ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు. వార్డు అమినీటిస్ సెక్రెటరీలకు సమాశానిన నిర్వహించి తగు సూచనలు , సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎఇ ఉమామహేశ్వర రెడ్డి, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు నాయక్, సుబ్బలక్ష్మమ్మ, పాల్గొన్నారు.



గృహ నిర్మాణ లబ్దిదారులకు అవగాహన కల్పిస్తున్న ప్రత్యేకాధికారి తులసీదేవి

# వైభవంగా శ్రీ మారెమ్మ జాతర మహోత్సవం

**– హాజరైన వైకాపా జిల్లా అధ్యక్షులు ఎస్‌వి మోహన్‌రెడ్డి**

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** నగరంలోని బుధవార పేటలో శ్రీశ్రీశ్రీ మాతా మారెమ్మ జాతర మహోత్సవం మంగళవారం వైభవంగా జరిగింది. వార్డు నాయకుల ఆహ్వానం మేరకు వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జాతరకు విచ్చేసిన ఎస్‌వి మోహన్‌రెడ్డికి కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# చెన్నకేశవ ఆలయ ఛైర్మెన్‌గా భూమా కృష్ణమోహన్ శెట్టి

- పంతం నెగ్గించుకున్న ఎమ్మెల్యే వర్గం
- ఆర్యవైశ్య ప్రముఖునికి దక్కిన గౌరవం

**మిడుతూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన మిడుతూరులో వెలసిన పురాతన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ఛైర్మన్‌గా మిడుతూరుకుచెందిన ఆర్యవైశ్య ప్రముఖులు భూమా కృష్ణమోహన్ శెట్టి ఎన్నికయ్యారు. గత పది రోజులుగా అధికార పార్టీలో ఎమ్మెల్యే ,ఎంపీ వర్గాలు ఆలయ ఛైర్మన్ పదవి కోసం పోటా పోటీగా అధినాయకత్వం ప్రసన్నం చేసుకునేందుకు ఏవరి స్తాయిలో వాళ్ళు ముమ్మరంగా ప్రయత్నాలుచేపట్టారు. కాగా మండలంలో మొదటి నుంచి పట్టు కలిగిన కాతా కుటుంబం ఛైర్మన్ పదవిని మొదటినుంచిఆర్యవైశ్యులకు ఇప్పించే దృఢ సంకల్పంతో నంద్యాల నియోజకవర్గం ఇంచార్జ్ మాండ్ర, నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్య కాతా కుటుంబం ల సహకారంతో పార్టీ అధినాయకత్వం తమ వర్గానికి దక్కించుకున్నందుకు, గ్రామంలో మండలంలో టిడిపి ఎమ్మెల్యే వర్గం సంతోషం వ్యక్తం చేశారు. అయితే ఇదే పదవి కోసం ఎంపీశభరి వర్గం ఆలయ ఛైర్మన్ పదవి దక్కించుకోవడం కోసం చేసిన ప్రయత్నం విఫలమయింది .ఎంపీ వర్సెస్ ఎమ్మెల్యే ఉత్కంఠ పరిస్థితిలో రెండు రోజుల నుంచి ఎవరికి దక్కుతుందోనని గ్రామంలో చర్చించుకున్నారు కానీ చివరికి ఎమ్మెల్యే వర్గానికి రావడంతో సంతోషం వ్యక్తం చేశారు.బ్రహ్మోత్సవాలు ప్రారంభం కాదన్న నేపథ్యంలో ఆలయ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆర్యవైశ్య ప్రముఖుడికి ఈ ఛైర్మన్ పదవి ఎంపిక చేయడం పట్ల గ్రామస్తులు ఆర్యవైశ్యులు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.



**స్వామి సేవలో తరిస్తూ ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తా.**

**ఆలయ ఛైర్మన్ భూమా :** శ్రీ లక్ష్మీ చెన్నకేశవ ఆలయ ఛైర్మన్గా ఎంపిక కావడం అదృష్టంగా భావిస్తున్న ఎంపిక చేసినందుకు కాతా కుటుంబానికి మరియు నంద్యాల పార్లమెంట్ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య ప్రత్యేక కృతజ్ఞతలు. స్వామి ఇచ్చిన మరియు నాకు దక్కిన అవకాశం స్వామివారి సేవలో తరిస్తూ చెన్న కేశవస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని భూమ కృష్ణమోహన్ తెలిపారు.

# కూటమి ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి : ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి



శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో ఉన్న రాగమయిరి కాలనీలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.10లక్షలతో నిర్మించిన సిసిరోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. ముందుగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గ్రామాల ముఖచిత్రాలు మారుతున్నాయని గత ప్రభుత్వంలో గ్రామాలలో అభివృద్ధి శూన్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసులు, ఈఓఆర్‌డి సుబ్బరాయుడు, పిఆర్‌ఏఈ సురేంద్రనాథ్‌రెడ్డి, టిడిపి నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, కాజమీయ్య విజేయుడు, పటేలా మోహన్, సర్కార్, సర్దార్ ఖాన్, ఎల్‌ఐసి మద్దయ్య, పుసులూరు ప్రభాకర్‌రెడ్డి, బుజ్జప్ప, ఓర్వకల్లు రాంభూపాల్‌రెడ్డి, సంజీవరాయుడు, వార్డుమెంబర్లు, సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప స్వామి,చిన్నూరు స్వామిలకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే



గూళ్యంలో బీరప్ప స్వామికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే విరుపాక్షి

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** హాలహర్వి మండలం గూళ్యం గ్రామంలో వైసీపీ నాయకులు కుమార స్వామి,వీరేశప్ప ల ఆధ్వర్యంలో బీరప్ప స్వామి,చిన్నూరేశ్వర స్వామిల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మంగళవారం గూళ్యం లో బీరప్ప స్వామిలకు, చిన్నూరేశ్వర ల మూల విగ్రహాలను గ్రామ పురవీధుల గుండా ఊరేగించగా ఎమ్మెల్యే విరుపాక్షి,జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు మొలగవల్లి శశికళ కృష్ణ మోహన్ లు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందించుటలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యారని అన్నారు.కార్యక్రమంలో గ్రామస్థులు వైసీపీ నాయకులు బసవరాజు, బజారప్ప,దిబ్బలింగ లు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటాం

**ఆదోని, మేజర్ న్యూస్ :** తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఛైర్మన్ మహ్మద్ గౌస్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు అధ్యక్షతన జరిగిన కౌన్సిలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది ప్రతి రోజు తమ విధులను నిబద్ధతో నిర్వహిస్తూ, ఏదైనా సమస్యలు తలెతకుండా స్పందించాలన్నారు. పట్టణ ప్రజలకు తాగునీరు అందించడమే మున్సిపాలిటీ ప్రాధాన్యత అన్నారు. ప్రజాప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్ అహ్మద్, బాలాజీ, ముంబతిస్వామి, భాస్కర్, వసీం, ఉస్మాన్,ఆశోక్, ఇబ్రహీం,సిద్ధ,మల్లికార్జున, రామకృష్ణ, పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్

# SSC, RRB, PSC Police, Bank Exams


# REASONING Missing Number

1. Find out the missing number ?




Sol. : 6+9=15;
15+8=23
23+7=30;
30+6=36
36+5=41
41+4=45
45+3=48
48+2=50
Missing number = 50


2. Find out the missing Number :?




a. 5 b. 7
c. 9 d. 11

Sol. :
9-6=3; $3^3$-1=27-1=26
4-3=1; $1^3$-1=0
12-8=4; $4^3$-1=64-1=63
12-10=2; $2^3$-1=8-1=7
Missing Number = 7


3. Find the missing number ?




a. 25 b. 36
c. 43 d. 52

Sol. :
6-4=2; $2^2$=4
9-2=7; $7^2$=49
8-5=3; $3^2$=9
12-6=6; $6^2$=36


4. Finding the missing number ?




a. 56 b. 72
c. 83 d. 89

Sol. :
(3+4) x (3+6)=7x9=63
(1+5) x (1+7)=6x8=48
(4+2) x (4+8)=6x12=72
Missing Number = 72


5. Find the Mising Number ?




a. 896 b. 392
c. 197 d. 488

Sol.:
Based on alphabets number
D=4, J=10
D+J=14
14x14=196
in same manner,
R=18; W=23
R+W=18+23=41
41x14=574
like wise,
T=20; H=8
T+H=20+8=28
28x14=392
Missing Number = 392


6. Find the missing number ?




a. 3165 b. 3195
c. 3125 d. 3185


Sol. :
1st row : 2+2=$4^4$=4x4x4x4=256
2nd row :
3+2=$5^5$=5x5x5x5x5=3125
Third row :
4+2=$6^6$=6x6x6x6x6x6=46656
Missing number is 3125

7. Find the missing number ?





Sol. :
(7x3)+(2x1)=23
(4x2)+(3x6)=26
(2x4)+(5x2)=18
Missing number is 18.

8. Find the missing number ?




Sol. :
7+2+1+4=14 ... Column No.1
3+8+1+2=14....Column No.2
6+5+2+1=14....Column No.3
So, 2+4+4=10, to get 14, we need to add 4
Hence, Missing number is 4

9. Find the missing number (BrainTest)




Row (1) = 9+4+2=15
Row (2) =1+6+?=15, ?=8
Missing number is 8.
Row (3) = 5+3+7=15
Column(1) = 9+1+5=15
Column (2) = 4+3+?=15, ?=8
Missing number is 8
Column (3)=2+6=7=15
Now finally row and column missing number
is 8.

Dr. M.Reddi Ramu,
Professor, Viswam
Engineering College (Autonomous),
Madanapalli



# డియస్సీ టెట్ ప్రత్యేకం జాగ్రఫీ



### తెలంగాణలో పచ్చదనం

**1. భారతజాతీయ అటవీ విధానం ఎప్పుడు ఏర్పాటు చేసారు?**
1. 1988 2. 1998
3. 2008 4. 2018

**2. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించుము.**
ఎ. తెలంగాణ $15^0$46' మరియు $19^0$47' ఉత్తర అక్షాంశాల మధ్య ఉన్నది.
బి. తెలంగాణ $77^0$16' మరియు $81^0$43' తూర్పు రేఖాంశాల మధ్య ఉన్నది.
సి. తెలంగాణ $15^0$46' మరియు $19^0$47' ఉత్తర రేఖాంశాల మధ్య ఉన్నది.
డి. తెలంగాణ $77^0$16' మరియు $81^0$43' తూర్పు అక్షాంశాల మధ్య ఉన్నది.
1. ఎ మరియు డి 2. ఎ మరియు బి
3. ఎ మరియు సి 4. సి మరియు డి

**3. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాటిన మొక్కలు అన్ని సంరక్షించబడుచున్నదీ, లేనిది తెలుసుకోవటానికి పరిశీలించబడుతున్న కార్యక్రమం ఏంటది?**
1. జియో-టెక్నాలజి
2. జియో-ఇంజనీరింగ్
3. జియో-ట్యాగింగ్ 4. జియో-బొటానికల్

**4. వనజీవి రామయ్య 'ఏ వాక్యంను సార్థకం చేసి చూపించాడు?**
1. పచ్చని చెట్లు - ప్రగతికి మెట్లు



2. చెట్లను నాటుదాం, ఆరోగ్యంగా ఉందాం.
3. చెట్లు నాటి కాలుష్యాన్ని నిర్మూలించాలి.
4. మొక్కలు నాటండి - ప్రాణాన్ని కాపాడండి.

**5. భారతదేశపు ఫారెస్ట్ మ్యాన్ అని ఎవరిని పిలుస్తారు?**
1. జాదల్ మొలాయ్ ఏయేంగ్
2. అబ్దుల్ ఘనీ
3. అజయ్ దేశాయ్
4. కైలాష్ సంఖాల

**6. సామాజిక అటవీ కార్యక్రమం అనే ప్రాజెక్టు ఏ సంవత్సరంలో ఏర్పాటు అయింది?**
1. 1969 2. 1979
3. 1989 4. 1999

**7. మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో ఎంత అటవీ విస్తీర్ణం ఉండాలి?**
1. 23% 2. 30%
3. 33% 4. 44%

**8. తెలంగాణ రాష్ట్రం దక్కను పీఠభూమిలోని ఏ ప్రాంతంని అనుసరించి ఉన్నది?**
1. అర్ధశుష్క ప్రాంతం
2. ఉప ఆర్ధ ప్రాంతం
3. ఉష్ణశుష్క ప్రాంతం 4. శుష్క ప్రాంతం

**9. ప్రతి ఒకరు-ఒక మొక్క నాటాలనే నినాదం ఏ కార్యక్రమం ద్వారా చేస్తున్నారు?**
1. వనజీవి రామయ్య అటవీ కార్యక్రమం
2. జాదవ్ ఏయేంగ్ అటవీ కార్యక్రమం
3. హరితహార అటవీ కార్యక్రమం
4. 230 కోట్ల మొక్కలు నాటే బృహత్తర కార్యక్రమం

**10. జాదవ్ ఏయేంగ్ ఏ నది ఇసుక తిన్నెలపై చెట్లను నాటి సంరక్షించాడు?**
1. సట్లెజ్ నది 2. బ్రహ్మపుత్ర నది
3. గంగానది 4. మహానది

**11. తెలంగాణ రాష్ట్ర అటవీ విస్తీర్ణం ఎంత శాతంలో ఉన్నది?**
1. 21% 2. 2%
3. 24% 4. 26%

**12. దేశంలోనే నాల్గవ అత్యున్నత ఏ పౌర పురస్కారంతో భారతదేశపు ఫారెస్ట్ మ్యాన్‌ని గౌరవించింది?**
1. పద్మశ్రీ-జాదవ్ మొలాయ్ ఏయేంగ్
2. పద్మశ్రీ - అజయ్ దేశాయ్ ఏయేంగ్
3. పద్మభూషన్ - జాదవ్ మొలాయ్ ఏయేంగ్
4. పద్మభూషన్ - అజయ్ దేశాయ్ ఏయేంగ్

**13. పర్యావరణాన్ని కాపాడటానికి తాను చేసిన అవిశ్రాంతమైన కృషికి తెలంగాణ నుండి గౌరవప్రదమైన పద్మశ్రీ పురస్కారం పొందిన వ్యక్తి?**
1. సి.వి. నారాయణ గుప్త
2. బూరుగుపల్లి అనంత రామకృష్ణ
3. కంచర్ల రామయ్య
4. వనజీవి రామయ్య

**జవాబులు :**
1.1, 2.2, 3.3, 4.4, 5.1,
6.2, 7.3, 8.1, 9.4, 10.2,
11.3, 12.1, 13.4



పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.

# ఘనంగా జరిగిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం

22 ఏళ్ల తర్వాత కలుసుకున్న మిత్రులు



**తుగ్గలి,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలి లోనే జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో 2002బి2003 సంవత్సరంలో 10వ తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. పదవ తరగతి చదివిన వారందరూ 22 ఏళ్ల తర్వాత కలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా చదువు చెప్పిన గురువులు రామయ్య , ఉస్మాన్ భాష, ఓబులేసు, శ్రీనివాసులు, కరుణకుమారి, ప్రమీలమ్మ తదితర గురువులకు పూర్వ విద్యార్థులు శాలువా పూలమాలతో సన్మానించి పాదాభివందనాలు చేసుకున్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు కరుణ కుమారి మాట్లాడుతూ తనకు 22 సంవత్సరాల్లోనే ఉద్యోగం రావడంతో మొట్టమొదటి ఉద్యోగం తుగ్గలి జడ్పీ పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా చేరానని, అప్పటి ప్రధానోపాధ్యాయులు సుంకన్న సూచనలు సలహాలతో తాను విద్యార్థులకు క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని నేర్పించానని గుర్తు చేశారు. విచిత్రం ఏమిటంటే ఈ స్టేజి మీద ఉన్న ఉపాధ్యాయులంతా తనకు చదువు చెప్పినగురువులని,స్టేజ్ కింద ఉన్న వారికి తాను చదువు చెప్పానని ఆమె 22 సంవత్సరాల క్రితం జ్ఞాపకాలను గుర్తు చేశారు. ప్రస్తుతం ఉపాధ్యాయులు చదువు చెప్పిన అప్పటి విద్యార్థులు ప్రస్తుతం ఏ ఏ హోదాలో ఉన్నారో ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు. కొందరు ప్రభుత్వ ఉద్యోగాలలో, మరికొందరు ప్రైవేటు ఉద్యోగాలలో, కొందరు వ్యాపారాలు చేసుకుంటూ, మరికొందరు వ్యవసాయం చేసుకుంటూ ఉన్నామని విద్యార్థులు ఉపాధ్యాయులకు తెలియజేశారు. అనంతరం పూర్వ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.

# ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలి..సూపర్వైజర్ దస్తగిరిమ్మ



**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** కిశోర బాలికలు పరిశుభ్రతను పాటించాలని అంగన్వాడి సూపర్వైజర్ పార్వతి అన్నారు.. మండలంలోని జి.జంబుల దిన్నె గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌లో కిషోరి వికాసం వేసవి సెలవుల కార్యక్రమములో భాగంగా మంగళవారం కిషోరి బాలికలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశుభ్రత గురించి ఋతుస్రావం గురించి పాటించవలసిన నియమాల గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. ముఖ్యంగా రుతుక్రమం సమయంలో పరిశుభ్రతను పాటించాలన్నారు. అలాగే బాల్య వివాహాల గురించి కూడా బాలికలకు అవగాహన కల్పించి వాళ్లలో ఉన్న సమస్యలను చర్చించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పద్మ, హుస్సేన్ బి, నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.కిశోర బాలికలు ఆరోగ్యంగా ఉండాలి: కిషోర బాలికలు ఆరోగ్యంగా ఉండే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని అంగన్వాడి సూపర్వైజర్ దస్తగిరమ్మ అన్నారు.. పట్టణంలోని 12వ అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్త వేణమ్మ ఆధ్వర్యంలో కిషోరి వికాసం కార్యక్రమం కింద 15 నుంచి 18 సంవత్సరాల బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రుతుక్రమం పరిశుభ్రత మరియు లైంగిక విద్య పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పొదుపు ఆర్ పి లక్ష్మీదేవి, ఆశ వర్కర్ తో పాటు కిషోర బాలికలు వారి తల్లులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపరాదు-ఎస్ ఐ తిరుపాలు

**- మైనర్లు వాహనాలు నడిపోతే చర్యలు తప్పవు**
**- హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలి**
**- శాతనకోట పల్లె నిద్రలో పాల్గొన్న ఎస్ఐ**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్:**

మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని, ద్విచక్రవాహనంపై వెళ్లే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని బ్రాహ్మణ కొట్కూరు ఎస్ ఐ పూజారి తిరుపాలు సూచించారు. మంగళవారం కర్నూలు రేంజి డిఐజి కోయ ప్రవీణ్, నంద్యాల జిల్లా ఎస్ పి అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్ సూచనలతో నందికొట్కూరు మండల పరిధిలోని శాతన కోట గ్రామంలో పల్లె నిద్రలో భాగంగా రోడ్డు ప్రమాదాలపై గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సరే మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు అతివేగంగా నడుపుతూ, రోడ్డుప్రమాదాలకు గురవుతున్నారన్నారు. మద్యం సేవించి ఎవరు వాహనాలు నడపరాదని కుటుంబంలో ఒక వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగి కోల్పోతే ఆ బాధ ఎవరు భరించలేనిదన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు జాగ్రత్తగా వారి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడపాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని , త్రీ వీలర్ , ఇతర వాహనాలు నడిపే వారు మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి.. ప్రాజెక్టు డైరెక్టర్ హరి గోపాల్



ఇళ్ల నిర్మాణదారులతో మాట్లాడుతున్న ప్రాజెక్టు డైరెక్టర్

**మిడుతూరు మేజర్ న్యూస్ :** మిడుతూరు మండల కేంద్రంలోని మరియు నాగులుటి గ్రామంలో గృహ నిర్మాణాలను నంద్యాల జిల్లా గృహ నిర్మాణప్రాజెక్టు డైరెక్టర్ హరి గోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గృహ నిర్మాణాల లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని నంద్యాల జిల్లా ప్రాజెక్ట్ అధికారి, హౌసింగ్ స్పెషల్ ఆఫీసర్ హరి గోపాల్ తెలిపారు. మండలంలో మంగళవారం గృహనిర్మాణసిబ్బంది,ఇంజినీరింగ్ అధికారులతో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాలను అధికారులు త్వరిత గతిన చేరుకోవాలన్నారు. అనంతరం నాగలూటి ఇళ్ల లేఅవుట్ పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడారు. ఎంపీడీవో దశరథ రామయ్య ఇన్చార్జి ఏఈ భాస్కర్ హౌసింగ్ సిబ్బంది పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సిహెచ్ఓల వ్యాఖ్యాలపై నిరసన



**చాగలమర్రి ,మేజర్ న్యూస్ :** ఇటీవల దర్నాలో ఉన్న సిహెచ్ఓలు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్లు,ఆరోగ్య,ఆశ కార్యకర్తలపై చేసిన అనుచిత వాఖ్యలపై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నల్ల బ్యాడ్జీలతో మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూ ఇటీవల దర్నాలో ఉన్న సిహెచ్ఓలు తమపై అనుచిత వాఖ్యలు చేయడం తగదన్నారు. తమకు చదు వురాదని,జీతాలు దండగ అని,తమ వల్ల ఎటువంటి ఉపయోగం లేదనడం లాంటి అవహే ళన చేయడం తగదన్నా రు. తాము లేకుంటే సిహెచ్ఓలకు ఉనికే లేదన్నారు. పై వాఖ్యాలపై బేషరతుగా సిహెచ్ఓలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో సిహెచ్ఓ రమణమ్మ,సూపర్వైజర్ రామలింగారెడ్డి, ఆరోగ్ ఆరోగ్య,ఆశ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి పనులకు రానివ్వడం లేదు

**పాములపాడు మేజర్ న్యూస్ :** మండలంలో విలేజ్ బుక్ కీపర్ లుగా పనిచేస్తున్న తమను గ్రామాలలో ఉపాధి పనులకు ఫీల్డ్ అసిస్టెంట్లు రానివ్వడం లేదని మండల వి బి కే సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాము ప్రభుత్వ ఉద్యోగులం కాదని కేవలం గ్రామక్యం సంఘం ద్వారా 8000 గౌరవ వేతనం పొందుతున్నామని ప్రభుత్వం నుండి తమకు ఎలాంటి భద్రత లేదని అలాంటి తమకు ఉపాధి పనులు అనుమతించకపోవడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు మండలంలోని 25 గ్రామాలలో కేవలం హెూల్స్ ఆనందపురం లింగాల వేంపెంట పాములపాడు మిట్ట కందల గ్రామాలలో మాత్రమే వి బి కే లను అనుమతించడం లేదని మిగతా గ్రామాలలో అనుమతించడం ఏంటని ఎంపీడీవో ఏపీ ఓ లను ప్రశ్నించిన ఎలాంటి సమాధానం ఇవ్వలేదని గత సంవత్సరం ఉపాధి పనులకు వెళ్లామని మేము ఏమన్నా ప్రభుత్వ ఉద్యోగులమా అని ప్రశ్నించారు. ఉపాధి పనుల్లో తమకు అవకాశం కల్పించాలని వారి కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన జీవితం

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః**

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన జీవితం లభిస్తుందని ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్‌లు అన్నారు. మండల పరిధిలోని ఊటకొండ గ్రామంలో ప్రకృతి వ్యవసాయ వార్షిక ప్రణాళికపై మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. సభ అనంతరం ప్రకృతి వ్యవసాయ ఇంచార్జ్‌లను గ్రామ రైతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇంచార్జ్‌లు, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, ఐసిఆర్‌పిలు పాల్గొన్నారు.

# కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం ప్రారంభం

**-జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు.**
**-20 అంశాలలో, 25 మంది శిక్షకులతో నెలరోజుల పాటు ఉచిత శిక్షణ శిబిరం..**
**- మే 31వ తేదీ ముగింపు ఉత్సవం**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత లలిత కళల,క్రీడల వేసవి శిక్షణా శిబిరాన్ని స్థానిక కేఎన్ఎం పురపాలక పాఠశాల ఆవరణలో మంగ ళవారం ప్రముఖ న్యాయవాది, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వెదుర్ల రామచంద్రరావు జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. కళారాధనఅధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ, కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ఆర్ఎస్ ప్రసాద్,క్యాంప్ కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ నిర్వహణలోజరిగినఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెదుర్ల రామచంద్రరావు, విశిష్ట అతిథిగా పురపాలక పాఠశాల ప్రధానో పాధ్యాయులు అసదుల్లా పాల్గొన్నారు. కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం మే 1వ తేదీ నుండి మే 31 వరకు "కళా సాధన– 2025" వేసవి శిబిరం నిర్వ హించడంజరుగుతున్నదని,ఈరోజు లాంఛనంగా ప్రారంభించామన్నారు. వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. వెదుర్ల రామచంద్రరావు మాట్లాడుతూ కళలు, క్రీడలు



శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న బాలబాలికలు

బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయనిఅన్నారు. క్రమ శిక్షణ, ఏకాగ్రత మెరుగవుతాయని అన్నారు. కళారాధన గత 25 సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇంత చక్కటి కార్యక్రమం ఒక కళాయజ్ఞంగా వారు నిర్వహించడం




ప్రారంభిస్తున్న ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్ర రావు

అభినందనీయమన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దేశంలో ఇన్ని అంశాలలో, ఇంత మంది శిక్షకులతో, దాదాపు 400 మంది బాలబాలికలకు25 సంవత్సరాలుగా ఉచితంగా నిర్వహిస్తున్న ఏకైక సంస్థ కళారాధన అన్నారు. ఈశిక్షణ శిబిరంలోశాస్త్రీయ నృత్యం,ఆధు నిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్ ,కీబోర్డ్ ,మిమిక్రీ, వెంట్రిలాక్విజం, చిత్రలేఖనం, చక్కటి చేతివ్రాత ,హస్తకళలు, సోప్ కార్వింగ్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 30 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. మే 31వ వ తేదీ టౌన్ హాల్ లో జరిగే ముగింపు ఉత్సవంలో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శిబిరంలో పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రం అందజేస్తామన్నారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు అసదుల్లా మాట్లాడుతూ బాలలకు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవడానికి ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. ఈ సమావేశంలో కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, యువజన విభాగం అధ్యక్షుడు,శిక్షణ శిబిరం సమన్వయకర్త రంగ నాథ్,కోచ్‌లు గణేష్ ,కళ్యాణి, లలితా సరస్వతి, సుహాసిని, ప్రజ్వల, మానస,రజాక్, బాలస్వామి,శివకుమార్, సుదర్శనం, బాలకృష్ణ, నాగేంద్ర,రాజేంద్ర,సతీష్,మధు,సీతారాం,వెంకటరాజు, రాజ్ కుమా ర్,తరుణ్,నిలయ్,సాయి,సత్యనారాయణ, క్యాంప్ కోఆర్డినేటర్ మజీద్, శిక్షణ పొందుతున్న 350 మంది బాలబాలికలు, యువత, బాలల తల్లితండ్రులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com

బుధవారం | 07 మే 2025



**శిరివెళ్ల, మేజర్‌న్యూస్ :** రైతు నారు పోసి నీరు పెట్టి మందులు చల్లి పంటనను సాగు చేయడం ఒక కష్టమైతే పండిన పంటను అమ్ముకోవడం మరో కష్టం. ఇటు దళారులు అటు అధికారుల మధ్య అన్నదాత నలిగి అతలాకుతలమవుతున్న సంఘటనలు వందలు వేలల్లో ఉన్నాయి. కొనుగోలు కేంద్రాల వద్ద జరుగుతున్న అన్యాయం, మోసపూరిత విధానాలు, హమాలీల సంఖ్య తక్కువగా ఉండటం, తదితర కారణాల వల్ల రైతులు నష్టపోతున్నారు. పంటను ట్రాక్టర్‌లలో గోడౌన్‌ల వద్దకు తీసుకెళ్లగా వాటిని అన్ లోడ్ చేసేందుకు హమాలీలు లేక అక్కడే పడిగాపులు కాస్తున్నారు. అన్నదాతకు అన్ని కష్టాలే అన్నట్లు నిండు వేసవి కాలంలో వర్షాలు కురవడంతో ధాన్యం తడిచిపోతున్నాయి. ధాన్యాన్ని ఆరబోస్తూ రైతు ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఆ పంటను గో డౌన్‌లలో నిల్వ చేయాలంటే హమాలీలు లేరు అంటూ గోడౌ న్‌ల యజమానులు తెలుపుతున్నారు. ఈ విషయంపై ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రామచంద్రుడు మాట్లాడుతూ అధికారులు, దళారులు ఏకమై గోడౌన్‌ల వద్ద హమాలీలు లేకుండా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులుల రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ గోడౌన్‌ల వద్ద హమాలీల సంఖ్య పెంచాలని అన్నారు. రైతులు పండించిన పంటలను గోడౌన్‌లలో భద్రపరిచి రైతుకు న్యాయం చేయాలని కోరారు.

## పంటను అమ్ముకోవడంలో..
# దళారుల దోపిడీ

రైతుకు పండే వరకు ఒక కష్టం..
పండిన తరువాత మరో కష్టం
దళారుల దోపిడితో
అతలాకుతలమవుతున్న అన్నదాత





మాట్లాడుతున్న రామచంద్రుడు

# అనాధాశ్రమంలో పరిశుభ్రతను తప్పక పాటించాలి



రికార్డులు పరిశీలిస్తున్న లీలా వెంకట శేషాద్రి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** అనాధాశ్రమంలో పరిశుభ్రతను తప్పక పాటించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి లీలా వెంకట శేషాద్రి అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మంగళవారం నగరంలోని బుధవారపేట నందు గల సాయి అనాధాశ్రమాన్ని తనిఖీ చేశారు. ఆశ్రమంలోని నిరాశ్రయులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అనాధ ఆశ్రమంలో పరిశీలించడానికి సరైన రికార్డులు లేవన్నారు. అలాగే పరిశుభ్రతను పాటించడం లేదని, మెనూ ప్రకారం ఆహారం అందించడం లేదని అక్కడి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాధాశ్రమానికి సిసి కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకోలేదని వారిని మందలించారు. ఇకనుంచైనా రికార్డులను మెయింటైన్ చేస్తూ అనాధ ఆశ్రమాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

# 25 సంవత్సరాలుగా కళారాధన కళా సేవలు ప్రశంసనీయం

## మంత్రి ఫరూక్

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** కళారాధన సాంస్కృతిక సంస్థ నంద్యాలలో 2000 సంవత్సరంలో ప్రారంభించ బడి గత 25 సంవత్సరాలుగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నది. ఈ సందర్భంగా కళారాధన రజతోత్సవ వేడుకలలో భాగం గా సంవత్సరం పొడవునా భారీ రాష్ట్రస్థాయి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ రజతోత్సవ కార్యక్రమాల లోగోను రాష్ట్ర న్యాయశాఖ మంత్రిఫరూక్‌క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. కళారాధన అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ మధుసూదన రావు, డాక్టర్ రవి కృష్ణ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల లో కళారాధన సాంస్కృతిక సంస్థ నిర్విరామంగా గత 25 సంవత్సరాలుగా అనేక కార్యక్రమాలు క్రమం తప్ప కుండా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఇంత సుదీర్ఘకాలం ఇన్ని కార్యక్రమాలను నిర్వహించడం చిన్న విషయం కాదని, ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి, అంకి తభావంతో కళాయజ్ఞం కొనసాగించి నంద్యాల కళావైభ వాన్ని రాష్ట్ర నలుమూలల,దేశంలో వివిధ ప్రాంతాలలో తీసుకువెళ్లారని అభినందించారు. కళలు,సాంస్కృతిక వారసత్వ సంపదగా భావించే ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడు, కళారంగం నుంచి ఉన్నత స్థాయికి వచ్చి న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రంలో కళలకు తిరిగిపునర్వైభవం మొదలైందని అన్నారు. మే నెల నుండి వచ్చే సంవత్సరం ఏప్రిల్ దాకా కళారాధన నిర్వహించనున్న వివిధ కళా,సాహితీ, నాట క, నృత్య, సంగీత ఉత్సవాలు విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలిపారు. కళారాధనకు తమ సహకా రంకొన సాగిస్తామన్నారు. డాక్టర్ మధుసూదనరావు, డాక్ట ర్ రవి కృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ కళారాధన ప్రతిఏటా మే నెలలో "కళాసాధన"పేరిట 20 అంశాల లో, 25 మంది శిక్షకులతో, 400 మంది బాలబాలికల కు ఉచిత శిక్షణ శిబిరాలు క్రమం తప్పకుండా నిర్వహి స్తూ శిక్షణ పొందిన వారితో ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఏర్పాటు చేసి బాలలలో సాంస్కృతిక కళల పట్ల అభిరుచిని పెంచడానికి కృషి చేస్తున్నామన్నారు.



అదేవిధంగాఆగస్టులో "మాతృభూమికి కళార్చన" పేరిట దాదాపు 75 అంశాలలో 5000 మంది విద్యార్థులు పాల్గొనే లాగా చేసి వారిలో ఉన్నటువంటి సృజనాత్మక శక్తులను ప్రోత్సహిస్తున్నామన్నారు. నాటక విభాగం ఆధ్వర్యంలో అనేక పద్య నాటకాలు, సామాజిక స్పృహ పెంచడానికి సాంఘిక నాటకాలు, బాలల నాటకాలు రూపొందించి నంది నాటక ఉత్సవాలలో, రాష్ట్రంలోని వివిధ పరిషత్ నాటక పోటీలలో పాల్గొని అనేక నంది బహుమతులు, రాష్ట్రవ్యాప్తంగావందలాది బహుమతులు నంద్యాలకు తీసుకు వచ్చామని అన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఖరగ్ పూర్ ,ఢిల్లీ, బెంగళూరు వంటి పలు నగరాలలో కళారాధన ప్రదర్శనలు నిర్వహించామని,కువైట్ నగరంలో కువైట్ తెలుగు కళా సమితి ఆహ్వానం మేరకు ఒకరోజు మొత్తం కళారాధన నంద్యా ల నాటకోత్సవాలు నిర్వహించామని అన్నారు. యువత లో సృజనాత్మక కళలను ప్రోత్సహించడానికి "కళా సృజన" పేరిట ప్రతిఏటా యువజన ఉత్సవాలు నిర్వహిస్తు న్నామని, "కళా వైభవం" పేరిట రాష్ట్రస్థాయి నాటకోత్స వాలు,భారతీయం, మినీనందినాటకోత్సవాలు, నంద్యాల ఉత్సవాలు నిర్వహించామన్నారు. నంద్యాలలో రెండు సార్లు రాష్ట్ర ప్రభుత్వ నంది నాటకోత్సవాల నిర్వహణ లో,నంద్యాల పురపాలక టౌన్ హాల్ పునర్నిర్మాణంలో క్రియాశీలకపాత్ర వహించామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఫయాజ్, కళారాధన అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, కళా రత్న, కందు కూరి పురస్కార గ్రహీతలు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, సుంకర రాజశేఖర్ ప్రసాద్, కళారాధన యువజన విభా గం అధ్యక్షులు పత్తి రంగనాథ్, యువజన విభాగం కార్యదర్శి నాగేంద్ర,రాజాతదితరులు పాల్గొన్నారు.

# మోహిని అలంకారంలో శ్రీ జ్వాలా నరసింహస్వామి




**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలంలో వైశాఖ మాస నరసింహ జయంతి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం ఉత్సవమూర్తులైన శ్రీ జ్వాల నరసింహ స్వామిని అర్చకులు మోహిని అలంకారంలో ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం మోహిని అలంకారంలో ఉన్న స్వామివారిని పల్లకిలో ఆశీనులను చేసి పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామోత్సవంలో మోహిని అలంకారంలో ఉన్న నరసింహ స్వామిని భక్తులు తిలకించి తన్మయత్వం పొందారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా సినీ నటుడు పరుచూరి వెంకటేశ్వర రావు మనవడు పరుచూరి సుదర్శన్ వ్యవహరించి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. రాత్రి శరభ వాహనంలో శ్రీ జ్వాల నరసింహ స్వామి కొలువుతీరి భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ మాడవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.





# శ్రీ వీరబ్రహ్మం గారి 332వ ఆరాధన ఉత్సవాలు



**బనగానపల్లెమేజర్,న్యూస్:** కాలజ్ఞాన తత్వవేత్త శ్రీ మద్దిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు ఈ నెల 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం నేలమఠం ప్రధాన అర్చకులు శ్రీనివాసాచారి తెలిపారు. పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి నడయాడిన పుణ్యస్థలంగా బనగానపల్లె ఖ్యాతి కలిగింది. కాలజ్ఞాన తత్వవేత్తగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి 16వ శతాబ్దంలో తన చిన్నతనంలోనే బనగానపల్లెకు వచ్చి యుక్తవయస్సు వచ్చే వరకు ఇక్కడే గరిమిరెడ్డి అచ్చమాంబ ఇంట పశువుల కాపరిగా ఉండి రవ్వలకొండలో ఉన్న గుహలో కూర్చొని కాలజ్ఞాన తత్వాలను తాటాకులపై రచించారు. ఈ సందర్భంగా బ్రహ్మంగారు స్వలింగప్రతిష్ట చేసిన ఆలయం బనగానపల్లె నుండి నంద్యాల వెళ్లే రహదారిలో నేలమఠంగా ఆయన నివాసం ఉన్న గరిమిరెడ్డి అచ్చమాంబ గృహం శ్రీ అచ్చమాంబ దేవస్థానంగా కాలజ్ఞానం రచించినట్లుగా రవ్వలకొండ యాత్రాస్థలంగా పేరు గాంచాయి. బ్రహ్మంగారు తాను రచించిన కాలజ్ఞాన తాటి ఆకు పత్రాలు బనగానపల్లెలోని అచ్చమాంబ మఠంలో ఒక నేలమాలిగలో నిక్షిప్తం చేసి అక్కడి నుండి కడప జిల్లా కందిమల్లయ్యపల్లె చేరుకొని అక్కడే సంసార జీవితం గడిపి 1693లో సజీవ సమాధి అయ్యారు. ఆయన జీవ సమాధి అయిన వైశాఖ శుద్ధ దశమిరోజున ఆయన నడయాడిన బనగానపల్లెలో జీవ సమాధి చెందిన కందిమల్లయ్యపల్లె దేవస్థానాలలో ప్రతి ఏటా ఆరాధానోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. 7వ తేదీన స్వామి వారి ఆరాధన, పల్లకీ సేవ, 8న గ్రామోత్సవం, 9న మహానివేదన కార్యక్రమాలు ఉంటాయని మఠం అర్చకులు తెలిపారు. అదేరోజు రవ్వలకొండ బ్రహ్మంగారి ఆలయం వద్ద కీ.శే కాటసాని శివారెడ్డి అన్నదాన సత్రంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.